నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**జూన్ 25**

జూన్ 25ను కేంద్రం 'రాజ్యాంగ హత్య'రోజుగా ప్రకటించింది. 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఆ సమయంలో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది.

23వ న్యాయ కమిషన్‌ను కేంద్రం నోటిఫై చేసింది. దీని పదవీ కాలం 2027, ఆగస్ట్ 31 వరకు ఉంటుందని వెల్లడించింది.

nipuna
Every Wednesday Free Supplement
4 డిసెంబర్ 2024
పేజీలు 12

**మొజాంబిక్**

- తీర భద్రత కోసం మొజాంబిక్ దేశానికి ఫాస్ట్ ఇంటర్ సెప్టార్ క్రాఫ్ట్‌ను భారత్ బహుమతిగా ఇచ్చింది.



**మారిషస్**

- మారిషస్ దేశానికి రామ్‌గులామ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే అంతరిక్ష రంగంలో సహకరించుకోవాలని భారత్, మారిషస్ నిర్ణయించాయి. ఆ దేశం కోసం పృథ్వీ అనే ఉపగ్రహాన్ని భారత్ ప్రయోగించనుంది.

**నైజీరియా**

- ప్రధాని మోదీకి అత్యున్నత అవార్డ్ ఇచ్చింది.

**సియెర్రా లియోన్**

- కుష్ అనే మాదక ద్రవ్యం తీవ్ర స్థాయిలో ప్రజలు వినియోగిస్తుండటంతో దాని కట్టడికి సియెర్రా లియోన్ అత్యవసర పరిస్థితిని విధించింది.

**జింబాబ్వే**

- ద్రవ్యోల్బణ కట్టడికి జిగ్ అనే పేరుతో బంగారు కరెన్సీని ప్రవేశపెట్టింది.

## యూరప్

**స్విట్జర్లాండ్**

- బుర్ఖా ధరించడాన్ని నిషేధించింది. 2025, జనవరి 1 నుంచి అమల్లోకి వస్తుంది.
- లొకార్నో సినీ ఉత్సవంలో షారుఖ్ ఖాన్‌కు జీవనకాల సాఫల్య పురస్కారం దక్కింది. ఈ అవార్డ్‌ను పొందిన తొలి భారత నటుడు ఆయన.

**రష్యా**

- అణు సామర్థ్యం ఉండే దేశాల సాయంతో ఉక్రెయిన్ దాడులకు దిగితే అణ్వాయుధాలు వినియోగించే చట్టంపై రష్యా అధ్యక్షుడు సంతకం చేశారు.
- ప్రధాని మోదీకి రష్యా అత్యున్నత పురస్కారాన్ని అందించింది.

**ఉక్రెయిన్**

- ప్రపంచంలోనే తొలిసారి కృత్రిమ మేధతో పనిచేసే రోబో స్పోక్స్ పర్సన్‌ను ఉక్రెయిన్‌లో ప్రవేశపెట్టారు. అలాగే స్వచ్ఛందంగా జైల్లోని ఖైదీలు సైన్యంలో చేరేందుకు అనుమతిచ్చింది.

**డెన్మార్క్**

- ఈ ఏడాది మిస్ యూనివర్స్‌గా డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా జార్ తెల్విగ్ ఎన్నికయ్యింది.
- భారత్‌తో హరిత ఇంధనాల ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

**జర్మనీ**

- ప్రపంచంలోనే తొలిసారి మైనంతో చేసిన రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది.
- పరిమితంగా గంజాయిని వినియోగించేందుకు అనుమతిచ్చింది.

**తుర్కియే**

- ప్రపంచంలో అతి పురాతన క్యాలెండర్ తుర్కియేలో లభించింది.

**క్రొయేషియా**

- ప్రజలందరూ సైన్యంలో చేరే నిబంధనను తెచ్చింది. భారత్‌కు పొరుగున ఉన్న మయన్మార్‌లో సైతం ఈ తరహా నిబంధన ఉంది.

**నార్వే**

- గణితంలో నోబెల్‌గా భావించే అబెల్ అవార్డ్‌ను మైఖేల్ తలగ్రాండ్‌కు లభించింది.

**యూకే**

- నూతన ప్రధానిగా కీర్ స్టార్మర్ ఎన్నికయ్యారు. అలాగే ప్రపంచంలో తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసిన కృత్రిమ మేధ రోబోగా స్టీవ్ నిలిచింది.
- సునీల్ భారతి మిట్టల్‌కు యూకే రాజు అత్యున్నత పురస్కారం అందించారు.
- భారత నటుడు వినోద్ బచ్చన్‌ను యూకే పార్లమెంట్ సత్కరించింది.
- మహిళలు అంతరిక్షంలో రాణించేందుకు భారత్‌తో కలిసి ఏ ఉమెన్ ఇన్ స్పేస్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**ఫ్రాన్స్**

- అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా ప్రకటించిన తొలి దేశం ఫ్రాన్స్. అలాగే యూపీఐ సేవలు ఫ్రాన్స్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఆ దేశానికి మైఖేల్ బార్నియర్ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు.

## ఉత్తర అమెరికా

**అమెరికా**

- అమెరికాకు అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో డెమోక్రాట్ అభ్యర్థి కమలాహారిస్‌ను ఓడించారు. 2025 జనవరిలో బాధ్యతలు స్వీకరిస్తారు. ఇప్పటికే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీని ఏర్పాటు చేశారు. దీనికి ఎలాన్ మస్క్, వివేక్‌రామస్వామి నాయకత్వం వహిస్తారు.
- మీథేన్ ఉద్గారాలను గుర్తించేందుకు ప్రత్యేకించి మీథేన్ శాట్‌ను అమెరికా ప్రయోగించింది.
- 2034లో శీతాకాల ఒలింపిక్స్, పారాలింపిక్స్‌ను అమెరికాలోని సాల్ట్‌లేక్ సిటీలో నిర్వహించనున్నారు.

**మెక్సికో**

- ప్రపంచంలోనే తొలిసారి న్యాయమూర్తులను ఎన్నుకొనే పద్ధతిని ప్రవేశపెట్టిన దేశం. దీనికి సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేశారు.
- అబార్షన్‌ను నేరాల జాబితా నుంచి తొలగిస్తూ మెక్సికో అత్యున్నత న్యాయ స్థానం తీర్పు చెప్పింది.
- మెక్సికోకు తొలి మహిళా అధ్యక్షురాలిగా క్లాడియా షీన్‌బామ్ ఎన్నికయ్యారు.




**కెనడా**

- భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలకు విఘాతం ఏర్పడింది. ఆ దేశంలో జరిగిన ఒక హత్యను భారత్‌కు ఆపాదించడంతో భారత్‌లోని ఆ దేశ రాయబారిని భారత్ వెనక్కు పంపింది.

## దక్షిణ అమెరికా, కరేబియన్ దేశాలు

**హైతీ**

- దేశంలో అంతర్యుద్ధం నేపథ్యంలో భారతీయులను రక్షించేందుకు ఆపరేషన్ ఇంద్రావతిని చేపట్టారు.
- అలిక్స్ డిడియర్ ఫిల్స్ ఐమి దేశ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు.

**డొమినికా**

- ప్రధాని మోదీకి అత్యున్నత పురస్కారాన్ని అందించింది.

**పనామా**

- జోస్ రౌల్ ములినో పనామా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు.
- పర్యావరణ మార్పు కారణంగా ఈ ప్రపంచంలో పూర్తిగా ప్రజలు నిష్క్రమించిన దీవిగా పనామాలోని గార్డి సుగుడబ్ నిలిచింది.

**బ్రెజిల్**

- 2027 మహిళల ప్రపంచకప్ బ్రెజిల్‌లో నిర్వహించనున్నారు.
- సుస్థిర వైమానిక ఇంధన అభివృద్ధికి భారత్, బ్రెజిల్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

**వెనెజులా**

- దేశాధ్యక్షుడిగా నికోలస్ మదురో ఎన్నికయ్యారు.
- భూతాపానికి హంబోల్ట్ హిమాని నదం కరిగిపోయింది.

## ఆస్ట్రేలియా

- విస్మరించే హక్కును ప్రవేశపెట్టింది.
- 16 సంవత్సరాల్లోపు చిన్నారులకు సామాజిక మాధ్యమాలు అనుమతించకుండా చట్టం చేసింది ఆస్ట్రేలియా.
- గగన్‌యాన్ మిషన్‌కు ఇస్రో, ఆస్ట్రేలియా స్పేస్ ఏజెన్సీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

# అంతర్జాతీయ సంస్థలు

**మాంట్రియల్ కేంద్రంగా పనిచేసే సంస్థలు**

**అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ**

- ఈ సంస్థకు చెందిన రెండో ఆసియా పసిఫిక్ సమావేశాలు న్యూఢిల్లీలో సెప్టెంబర్ 12న ప్రారంభమయ్యాయి. విమానయాన రంగం సుస్థిరాభివృద్ధితో పాటు పర్యావరణ హితంగా మార్చాలని ఢిల్లీ ప్రకటనను విడుదల చేశారు.




**వాడా**

- 2022లో డోపింగ్‌లో పట్టుబడ్డ వాళ్లలో భారతీయులే ఎక్కువ ఉన్నారని వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ నివేదిక పేర్కొంది.

**యూఎన్‌కు నిధులు**

- ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు ఐదు లక్షల డాలర్లను భారత్ అందించింది అలాగే హిందీ భాష ప్రోత్సాహానికి 1.16 మిలియన్ డాలర్లు ఇచ్చింది.
- సైబర్ నేరాలను కట్టడి చేసేందుకు యూఎన్‌వో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 40 దేశాలు సంతకం చేశాక ఇది అమల్లోకి వస్తుంది.
- ఐక్యరాజ్య సమితి ఇచ్చే వరల్డ్ సమ్మిట్ ఇన్ఫర్మేషన్ సొసైటీ ప్రైజ్‌ను భారత్‌కు చెందిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్‌కు ఇచ్చారు.
- 2060 నాటికి భారత దేశ జనాభా 1.7 బిలియన్లకు చేరుతుందని యూఎన్‌వో పేర్కొంది. తర్వాత క్రమంగా 12% జనాభా తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది.

## న్యూయార్క్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**యూఎన్‌జీఏ**

- మానవత్వానికి వ్యతిరేకంగా ఒక ఒప్పందం తీసుకురావాలని ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నిర్ణయించింది. దీనికి సంబంధించి చర్చల కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.
- 79వ యూఎన్‌జీఏకు అధ్యక్షుడిగా కామెరూన్ దేశానికి చెందిన ఫిలిమోన్ యంగ్ ఎన్నికయ్యారు.
- క్యూబాపై ఎంబార్గో ఎత్తివేయాలని ప్రవేశపెట్టిన తీర్మానానికి భారత్ మద్దతు తెలిపింది.
- హైసీస్‌లో జీవవైవిధ్యాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన మెరైన్ బయో డైవర్సిటీ ఒప్పందంపై భారత్ సంతకం చేసింది.
- 79వ యూఎన్‌జీఏ సభకు పాలస్తీనా హాజరయ్యింది. దాదాపు 143 దేశాలు మద్దతు తెలపడంతో సమావేశాల్లో సభ్యత్వం లేని దేశ హోదాలో పాల్గొన్నది.
- యూఎన్ ఇంటర్ ఏజెన్సీ టాస్క్‌ఫోర్స్ అవార్డ్ భారత్‌కు చెందిన ఐసీఎంఆర్‌తో పాటు కేరళలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్‌కు ప్రకటించారు.

**భద్రతా మండలి**



- సూడాన్‌లో శాంతి నెలకొల్పేందుకు కాల్పుల విరమణ ఒప్పందం దిశగా వెళ్లాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రష్యా వీటో చేసింది.
- 2025ను క్వాంటమ్ అడ్వాన్స్‌మెంట్‌గా ప్రకటిస్తూ యూఎన్‌జీఏ తీర్మానాన్ని ఆమోదించింది.
- మే 24ని ఇంటర్నేషనల్ డే ఆఫ్ మార్కర్‌గా, మే 25ని వరల్డ్ ఫుట్‌బాల్ డేగా నిర్వహించాలనే యూఎన్‌జీఏ తీర్మానాన్ని ఆమోదించింది.

**ఐక్యరాజ్య సమితి ఆర్థిక-సామాజిక మండలి**

- ఈ వ్యవస్థకు అధ్యక్షుడిగా కెనడాకు చెందిన బాబ్ రే ఎన్నికయ్యారు.
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రత్యేక హోదాను ఒడిశాలోని కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.

**యూఎన్‌డీపీ**

- ఈ సంస్థ విడుదల చేసిన సూచీలో భారత్ 134వ స్థానంలో ఉంది.

**ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళం**

- భారత్‌కు చెందిన మేజర్ రాధిక సేన్‌కు యూఎన్ మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ దక్కింది. ఇదే సంస్థ ఇచ్చే డాగ్ హమ్మర్స్‌స్కోల్డ్ మెడల్‌ను భారత్‌కు చెందిన ధనంజయ్ కుమార్ సింగ్ నాయక్‌కు లభించింది.

**యునిసెఫ్**

- ప్రపంచ వ్యాప్తంగా చిన్నారుల ఆరోగ్య, పోషణకు సాయం చేస్తున్న జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉందని యునిసెఫ్ ప్రకటించింది.
- యునిసెఫ్‌కు రాయబారిగా కరీనా కపూర్ ఎన్నికయ్యారు.

## వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**ప్రపంచ బ్యాంక్**

- ప్రపంచ బ్యాంక్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ భారత్‌కు చెందిన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. పర్యావరణ మెరుగుతో పాటు మహిళా సాధికారత సాధించేందుకు నిధుల సమీకరణకు సంబంధించిన ఒప్పందం ఇది. 400 మిలియన్ డాలర్లు సమీకరించనున్నారు.
- ప్రపంచ బ్యాంక్ ఆధ్వర్యంలోని ఉపజాతీయ పర్యావరణ నిధి నుంచి ఆర్థిక సాయాన్ని పొందుతున్న తొలి రాష్ట్రంగా గోవా నిలిచింది. ఈ మేరకు ఒప్పందం కుదిరింది.
- భారతదేశంలోని 2,50,000 పంచాయతీ రాజ్ వ్యవస్థలపై ఒక నివేదికను విడుదల చేసింది ప్రపంచ బ్యాంక్. ఈ వ్యవస్థలు నిధుల లేమితో ఉన్నాయని వెల్లడించింది.

**అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ**

- ఐఎంఎఫ్ విడుదల చేసిన కృత్రిమ మేధ సన్నద్ధత సూచీలో భారత్ 72వ స్థానంలో నిలిచింది. అగ్రస్థానంలో సింగపూర్ ఉంది.
- 2027 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ సెకండ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్ ప్రకటించారు.
- కృత్రిమే మేధతో 40% ఉద్యోగాల కోత ఉండొచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది.
- ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా మరోసారి క్రిస్టలినా జార్జీవా ఎన్నికయ్యారు. అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించారు. మరో ఐదేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## జమైకా కేంద్రంగా పనిచేసే సంస్థలు

**ఇంటర్నేషనల్ సీబెడ్ అథారిటీ**

- నికిటిన్ సీ మౌంట్, అలాగే క్లేరియన్ క్లిప్పర్‌టోన్ జోన్‌లో తవ్వకాలకు భారత్ ఇంటర్నేషనల్ సీ బెడ్ అథారిటీ అనుమతి కోరింది.

**ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ చీఫ్స్ ఆఫ్ పోలీస్**

- అమెరికాలోని అలెగ్జాండ్రియా కేంద్రంగా ఇది పనిచేస్తుంది. అండర్ 40 పేరుతో ఇచ్చే అవార్డ్‌ను ఈ ఏడాది నాగాలాండ్ పోలీస్ అధికారి ప్రీతిపాల్ కౌర్‌కు ప్రకటించింది.

**జెనీవా కేంద్రంగా పనిచేసే సంస్థలు**

**ప్రపంచ ఆరోగ్య సంస్థ**

- మలేరియా రహిత దేశంగా ఈజిప్ట్‌ను ప్రకటించింది. మధ్యధరా సముద్రం తూర్పు ప్రాంతంలో మలేరియాను లేకుండా చేసిన మూడో దేశం ఈజిప్ట్. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం 44 దేశాలు మలేరియా రహితమైనవి.
- ఎం-పాక్స్‌కు తొలిసారి డయాగ్నస్టిక్ పరీక్షను ఆమోదించింది. అబ్బోట్ మాలిక్యులార్ ఇంక్ రూపొందించిన అలినిటీ ఎం ఎంపీఎక్స్‌వీ అస్సకు ఈ ఆమోదం దక్కింది.